www.siddipetpower.com

# సిద్దిపేట పవర్

తెలుగు దినపత్రిక

SIDDIPET POWER TELUGU DAILY

సంపుటి: 01 | సంచిక: 141 | హైదరాబాద్ | శనివారం 09-08-2025 | పేజీలు: 05 | ఎడిటర్ : తుక్కోజు గణేష్ బాబు

## సీఎం రేవంత్ కీలక నిర్ణయం..

**హైదరాబాద్ వర్షా లపై సీఎం రేవంత్ అత్యవసర సమీక్ష**
**కోర్ అర్బన్ ప్రాంతాల్లో శాశ్వత పరిష్కారంపై దృష్టి**
**నగర నాలాలు, చెరువులను మూసీకి అనుసంధానం చేయాలి**

వర్షాలు పడిన ప్రతీసారీ హైదరాబాద్ వాసులు ఎదుర్కొంటున్న నీటి చేరిక, ట్రాఫిక్ జాం, లోతట్టు ప్రాంతాల్లో వరద వంటి సమస్యలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యంత సీరియస్‌గా స్పందించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల తరువాత నగరంలో ఏర్పడిన అతలాకుతల పరిస్థితులపై ఆయన సమీక్ష నిర్వహించారు. సమీక్షలో సంబంధిత శాఖల అధికారులతో సమగ్ర చర్చ జరిపారు. నిన్న రాత్రి కురిసిన వర్షానికి నగరంలోని పలు ప్రాంతాల్లో నీటి నిలిచిపోవడం, ట్రాఫిక్‌కు అంతరాయం కలగడం వంటి అంశాలపై సీఎం అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ సమస్యల పరిష్కారానికి ప్రతిసారీ చర్యలు చేపట్టడం కాకుండా శాశ్వత పరిష్కారంపై దృష్టి పెట్టాలని సూచించారు. ఔటర్ రింగ్ రోడ్ లోపల ఉన్న కోర్ అర్బన్ ప్రాంతాల్లో వరదనీటి సమస్య తీవ్రంగా ఉన్న నేపథ్యంలో, సీఎం శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వరద నీరు ఎటువంటి ఆటంకం లేకుండా ప్రవహించేలా సాంకేతిక ప్రణాళికలు రూపొందించాల్సిన అవసరం ఉందని చెప్పారు. ప్రతి చెరువు, నాలా, కాలువలన్నింటినీ మూసీ నదికి అనుసంధానం చేయాలన్నది ముఖ్యమంత్రిగారి కీలక ఆదేశం. చెరువులను పునరుద్ధరించాలి, నాలాల వెడల్పు ప్రక్రియ వేగవంతం చేయాలి. నగరంలో వర్షం పడితే నీరు తక్షణమే చెరువుల్లోకి, ఆపై నాలాల ద్వారా మూసీకి వెళ్లేలా చర్యలు తీసుకోవాలని స్పష్టంగా చెప్పారు. భవిష్యత్‌లో ఇలాంటి వరద సమస్యలు పునరావృతం కాకుండా ఉండాలంటే మూసీ పునరుజ్జీవనమే మార్గమని సీఎం అభిప్రాయపడ్డారు.



## దగ్గర పడుతున్న గడువు..

- బీసీ రిజర్వేషన్‌పై నెక్స్ట్ ఏంటి?
- బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలయ్యేదెలా
- రాష్ట్రం పంపిన బిల్స్ రాష్ట్రపతి వద్ద పెండింగ్
- దగ్గర పడుతున్న స్థానిక సంస్థల ఎన్నికల గడువు
- తెలంగాణ సర్కార్ రిజర్వేషన్ల అమలు కోసం ఏం చేయబోతుంది
- పార్టీ పిఏసిలో నిర్ణయంపై కొనసాగుతున్న ఉత్కంఠ

2

## టోల్‌పాస్.. మనకు నై బాస్..

- యాన్యువల్ టోల్ పాస్ స్కీమ్‌లో చేరని తెలంగాణ
- రవాణా శాఖ నిర్లక్ష్యం వాహన దారులకు శాపం
- మన వాహనాలను 'వాహన్' డాటాబేస్‌లో చేర్చని వైనం
- డీఎల్, ఆర్సీల మైగ్రేషన్ ప్రక్రియలో అంతులేని తాత్సారం
- సాంకేతిక సమస్యలకు తోడు వేధిస్తున్న సిబ్బంది కొరత
- రాష్ట్ర ప్రభుత్వం నుంచి స్పందన లేకపోవడంతో తెలంగాణను పక్కన పెట్టిన కేంద్ర ప్రభుత్వం
- పంద్రాగస్టున 'వార్షిక టోల్‌పాస్ పథకం' ప్రారంభం – రూ.3 వేల పాస్‌తో ఏడాదంతా 'టోల్-ఫ్రీ'

2



రాష్ట్ర రవాణా శాఖ నిర్లక్ష్యం తెలంగాణలోని వాహనదారుల పాలిట శాపంగా మారనున్నది. టోల్ ప్లాజా ఫీజులను తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 'యాన్యువల్ టోల్‌పాస్ స్కీమ్'లో తెలంగాణ నేటికీ చేరకపోవడం రాష్ట్రంలోని వాహనదారులకు మరింత భారంగా పరిణమించనున్నది. ఈ నెల 15న ప్రారంభించనున్న ఈ పథకంలో తెలంగాణ మినహా మిగతా రాష్ట్రాలన్నీ చేరాయి.

## డబుల్ బెడ్రూం ఇళ్ల పేరిట భారీ మోసం..



- డబుల్ బెడ్రూం ఆశ చూపి రూ.5 కోట్లు వసూలు చేసిన నాగరాజు
- నాగరాజు ఇంటి వద్ద ఆందోళనకు దిగిన బాధితులు
- డబ్బులు తీసుకొని, కాలయాపన చేసిన నాగరాజు
- పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితులు.. కేసు నమోదు

2

## సృష్టి ఫెర్టిలిటీ కేసులో కలకలం..



- మరో ఇద్దరి వైద్యుల అరెస్టు!

2



### కేసీఆర్ ఆఖరికి కూతురు, అల్లుడు ఫోన్లు కూడా ట్యాప్ చేయించారు:

- ట్యాపింగ్ ద్వారా వేల కోట్లు దోచుకున్నారంటూ బండి సంజయ్ తీవ్ర ఆరోపణలు
- కేసీఆర్‌తో సీఎం రేవంత్ రెడ్డికి లోపాయికారీ ఒప్పందం ఉందని విమర్శ
- ఫోన్ ట్యాపింగ్ కేసులో సాక్షిగా వాంగ్మూలం నమోదు చేసిన బండి సంజయ్

2

## నేను పదవుల కోసం పాకులాడలేదు



- గువ్వల బాలరాజుపై ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ విమర్శలు
- పదవులు ఇవ్వలేదని అలిగేవాడు కార్యకర్త కాదన్న ప్రవీణ్ కుమార్
- పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్మన్ పదవి ఇస్తానని రేవంత్ చెప్పారని వెల్లడి
- అధికారం లేకపోయినా కేసీఆర్ వెంట నడుస్తానని వ్యాఖ్య
- ఎంపీ కావాలని బీఆర్ఎస్ లో చేరలేదన్న ప్రవీణ్ కుమార్
- సర్వీసులో ఉంటే డీజీపీ హోదా వచ్చేదని వ్యాఖ్య

2




2

### లక్ష కోట్లలో 30% తినేసి.. హరీష్ రావు ప్రాజెక్టు దగ్గర పడుకున్నాడు

- కాళేశ్వరం అవినీతి.. లక్ష కోట్లు వేశారంటే 30 వేల కోట్లు కొట్టేశారా?
- రేవంత్ బెడ్‌రూంలోకి పోలీసులు.. ఇది హద్దులు దాటి చేసిన దౌర్జన్యం : జగ్గారెడ్డి



### బీజేపీలో చేరుతున్న గువ్వల బాలరాజు

- రాష్ట్ర బీజేపీ చీఫ్ రాంచందర్ రావుతో బాలరాజు భేటీ
- ఈ నెల 11న బీజేపీలో చేరుతున్న బాలరాజు

2



# దగ్గర పడుతున్న గడువు..

- బీసీ రిజర్వేషన్‌పై నెక్స్ట్ ఏంటి?
- బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలయ్యేదెలా
- రాష్ట్రం పంపిన బిల్స్ రాష్ట్రపతి వద్ద పెండింగ్
- దగ్గర పడుతున్న స్థానిక సంస్థల ఎన్నికల గడువు
- తెలంగాణ సర్కార్ రిజర్వేషన్ల అమలు కోసం ఏం చేయబోతుంది
- పార్టీ పిఏసిలో నిర్ణయంపై కొనసాగుతున్న ఉత్కంఠ

**తెలంగాణ బ్యూరో, (సిద్దిపేట పవర్) :**

తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలయ్యేనా అనే చర్చ నడుస్తోంది. రాష్ట్రం పంపిన బిల్స్ కేంద్రం ఆమోదించే పరిస్థితి కనబడటం లేదు. రాష్ట్రపతి ఆమోదం లేకుండా రిజర్వేషన్లు పెంచే పరిస్థితి రాష్ట్రంలో లేదు. మరి ఇంత చేసిన తెలంగాణ సర్కార్ ఇక ఏం చేయబోతుందనేది సర్వత్రా చర్చాంశనీయంగా మారింది.

రాహూల్ హామీ ఇచ్చారంటూ, దాన్ని అమలు చేసే బాధ్యత మాదే అంటూ తెలంగాణ సర్కార్ రాష్ట్రంలో కుల గణన చేసింది. జనాభా లెక్కలతో పాటూ పలు కీలక అంశాలను సర్వే పేరుతో సేకరించింది. ప్రాసెస్ మొత్తం కూడా శాస్త్రీయంగా చేశామన్న రేవంత్ సర్కార్. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు రాజకీయాలతో పాటూ విద్య, ఉపాధిల్లో కల్పించేందుకు సిద్ధం అంటూ క్యాబినేట్లో తీర్మాణం చేశారు. తర్వాత అసెంబ్లీలో బిల్ పెట్టారు. ఉభయ సభల్లో ఆమోదించిన రెండు బిల్లులను గవర్నర్ ద్వారా రాష్ట్రపతి ఆమోదం కోసం పంపించారు.

అయితే నాలుగు నెలలవుతున్నా రాష్ట్ర పతి ఆమోదించలేదు, బిల్లులను తిప్పి పంపలేదు. మరోపక్క 2018లో అప్పటి సర్కార్ రిజర్వేషన్ల విషయంలో చేసిన క్యాప్ ను తీసేందుకు ఆర్డినెన్స్ ఇచ్చారు. ఆర్డినెన్స్ కూడా ఆమోదం కాలేదు. దాంతో కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు తమ పార్టీ ఎంపీలతో పాటూ, ఇండియా కూటమి ఎంపీల మద్దతు కూడగట్టారు. అంతేకాదు ఢిల్లీ జంతర్ మంతర్ లో బీసీ రిజర్వేషన్ల కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు ధర్నాకు దిగారు..అయితే ధర్నా ముగిసాక రాష్ట్ర పతి ద్రౌపది ముర్మును కలిసి వినతి పత్రం ఇవ్వాలనుకున్నారు. కానీ రాష్ట్రపతి అపాయంట్మెంట్ ఇవ్వలేదు.. దాంతో మోడీ సర్కార్ బీసి రిజర్వేషన్లు అమలుకు అడ్డం పడుతుందని ఆరోపించారు. ఇక ఢిల్లీ వదిలి రాష్ట్రంలోనే ఏం చెయ్యాలనే దానిపై డిసైడ్ చేస్తాం అంటున్నారు సీఎం.

రిజర్వేషన్ల కోసం కేంద్రంపై చేసిన ఒత్తడితో ఎటువంటి ఫలితం రాకపోవడంతో ఇక ఏం చెయ్యాలనే దానిపై కసరత్తు చేస్తోంది తెలంగాణ సర్కార్. రిజర్వేషన్ల విషయంలో పార్టీ పరంగా, ప్రభుత్వ పరంగా నిర్ణయాలు తీసుకునే అంశంపై చర్చించనున్నారు. మరోపక్క బీసి రిజర్వేషన్ల విషయంలో కేంద్రానికి వ్యతిరేకంగా క్షేత్రస్థాయి నుంచి ఆందోళనలకు కూడా ప్లాన్ చేస్తున్నారు. మొత్తానికి బీసి రిజర్వేషన్ల విషయంలో పడిన ఫుల్ స్టాప్ ను తొలగించేందుకు ఎటువంటి అడుగులు పడుతాయో చూడాలి.



# నేను పదవుల కోసం పాకులాడలేదు

- గువ్వల బాలరాజుపై ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ విమర్శలు
- పదవులు ఇవ్వలేదని అలిగేవాడు కార్యకర్త కాదన్న ప్రవీణ్ కుమార్
- పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్మన్ పదవి ఇస్తానని రేవంత్ చెప్పారని వెల్లడి
- అధికారం లేకపోయినా కేసీఆర్ వెంట నడుస్తానని వ్యాఖ్య
- ఎంపీ కావాలని బీఆర్ఎస్ లో చేరలేదన్న ప్రవీణ్ కుమార్
- సర్వీసులో ఉంటే డీజీపీ హోదా వచ్చేదని వ్యాఖ్య

**తెలంగాణ బ్యూరో, (సిద్దిపేట పవర్) :**

బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసిన మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజుపై ఆ పార్టీ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ విమర్శలు గుప్పించారు. పదవులు ఇవ్వలేదని అలిగేవాడు కార్యకర్త కాదని బాలరాజుకు చురకలంటించారు. తాను ఎప్పుడూ పదవుల కోసం పాకులాడలేదని చెప్పారు. తనకు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పదవి ఇస్తానని రేవంత్ రెడ్డి ఓ వేదికపై చెప్పారని... కానీ తాను పదవులకు ఆశ పడలేదని... కేసీఆర్ కు మాట ఇచ్చానని... అధికారం ఉన్నా లేకున్నా కేసీఆర్ వెంటే నడుస్తానని అన్నారు. అచ్చంపేటలో నిర్వహించిన బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతూ ప్రవీణ్ కుమార్ ఈ వ్యాఖ్యలు చేశారు.

తాను బీఆర్ఎస్ నుంచి ఎంపీ టికెట్ కూడా అడగలేదని... ఆ విషయం గువ్వల బాలరాజుకు కూడా తెలుసని చెప్పారు. తనకు కాదని నాగర్ కర్నూల్ ఎంపీ టికెట్ ప్రవీణ్ కుమార్ కు ఇచ్చారని బాలరాజు పలు ఇంటర్వ్యూల్లో చెప్పారని... ఎంపీ కావాలని తాను బీఆర్ఎస్ లోకి రాలేదని చెప్పారు.

ఏడు సంవత్సరాల ఐపీఎస్ సర్వీస్ ఉండగానే తాను ఉద్యోగాన్ని వదిలేశానని తెలిపారు. కొన్ని రాష్ట్రాల్లో తన మిత్రులు డీజీపీలుగా ఉన్నారని... సర్వీసులో ఉంటే తనకు కూడా డీజీపీ హోదా వచ్చేదని చెప్పారు. డీజీపీ అయితే తనకే లాభమని... కానీ, బలహీన వర్గాల ప్రజల కోసం తాను రాజకీయాల్లోకి వచ్చానని తెలిపారు.

# బీజేపీలో చేరుతున్న గువ్వల బాలరాజు

- ఇటీవల బీఆర్ఎస్ కు రాజీనామా చేసిన గువ్వల బాలరాజు
- రాష్ట్ర బీజేపీ చీఫ్ రాంచందర్ రావుతో బాలరాజు భేటీ
- ఈ నెల 11న బీజేపీలో చేరుతున్న బాలరాజు

**తెలంగాణ బ్యూరో, (సిద్దిపేట పవర్) :**


తెలంగాణ రాజకీయాల్లో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. బీఆర్ఎస్ లో తనకు తగిన గౌరవం లభించలేదని ఆయన విమర్శించారు. మరోవైపు ఆయన ఏ పార్టీలో చేరుతారనే చర్చకు తెర పడింది.

బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు రాంచందర్ రావుతో ఈరోజు గువ్వల బాలరాజు భేటీ అయ్యారు. దాదాపు అరగంట సేపు వీరి భేటీ కొనసాగింది. ఈ సందర్భంగా రాంచందర్ రావు మాట్లాడుతూ గువ్వల బాలరాజు బీజేపీలో చేరుతున్నట్టు అధికారికంగా ప్రకటించారు. ఈ నెల 11న (సోమవారం) ఆయన బీజేపీ తీర్థం పుచ్చుకోనున్నారు. హైదరాబాద్ లోని బీజేపీ ప్రధాన కార్యాలయంలో ఆయన బీజేపీ కండువా కప్పుకోనున్నారు.

# టోల్‌పాస్.. మనకు నై బాస్..

- యాన్యువల్ టోల్ పాస్ స్కీమ్‌లో చేరని తెలంగాణ
- రవాణా శాఖ నిర్లక్ష్యం వాహన దారులకు శాపం
- మన వాహనాలను 'వాహన్' డాటాబేస్‌లో చేర్చని వైనం
- డీఎల్, ఆర్సీల మైగ్రేషన్ ప్రక్రియలో అంతులేని తాత్సారం
- సాంకేతిక సమస్యలకు తోడు వేధిస్తున్న సిబ్బంది కొరత
- రాష్ట్ర ప్రభుత్వం నుంచి స్పందన లేకపోవడంతో తెలంగాణను పక్కన పెట్టిన కేంద్ర ప్రభుత్వం
- పంద్రాగస్టున 'వార్షిక టోల్‌పాస్ పథకం' ప్రారంభం – రూ.3 వేల పాస్‌తో ఏడాదంతా 'టోల్-ఫ్రీ'

**తెలంగాణ బ్యూరో, (సిద్దిపేట పవర్) :**



రాష్ట్ర రవాణా శాఖ నిర్లక్ష్యం తెలంగాణలోని వాహనదారుల పాలిట శాపంగా మారనున్నది. టోల్ ప్లాజా ఫీజులను తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 'యాన్యువల్ టోల్‌పాస్ స్కీమ్'లో తెలంగాణ నేటికీ చేరకపోవడం రాష్ట్రంలోని వాహనదారులకు మరింత భారంగా పరిణమించనున్నది. ఈ నెల 15న ప్రారంభించనున్న ఈ పథకంలో తెలంగాణ మినహా మిగతా రాష్ట్రాలన్నీ చేరాయి. ఈ పథకం కింద కారు, జీప్, వ్యాన్ తదితర వాణిజ్యేతర వాహనదారులు ఏడాదికి రూ.3 వేలు చెల్లించి 'ఫాస్టాగ్' ఆధారిత టోల్‌పాస్‌ను తీసుకుంటే జాతీయ రహదారులపై 200 సార్లు టోల్ ఫ్రీ క్రాసింగ్‌లను అనుమతిస్తారు. ఆ తర్వాత 200 క్రాసింగ్‌లు పూర్తయితే డబ్బులు చెల్లించాల్సి ఉంటుంది.

**కేంద్రం 3 నెలల క్రితమే వివరణ కోరినా..**

దేశంలోని అన్ని రాష్ట్రాలు టోల్‌పాస్ పథకంలో చేరినప్పటికీ తెలంగాణ నుంచి ఎలాంటి స్పందన లేకపోవడంతో కేంద్ర రవాణా శాఖ కార్యదర్శి వీ ఉమాశంకర్ ఈ ఏడాది మే నెలలో తెలంగాణ చీఫ్ సెక్రటరీతోపాటు రాష్ట్ర రవాణాశాఖ అధికారుల వివరణ కోరారు. తెలంగాణలోని వాహనాలను కేంద్ర ప్రభుత్వం నిర్వహించే 'వాహన్ పోర్టల్'లోకి తీసుకోవాలంటే రాష్ట్ర ప్రభుత్వం నుంచి పరిపాలన అనుమతులు తప్పనిసరి. ఆ మైగ్రేషన్ ప్రక్రియ తీవ్రంగా ఆలస్యమవుతున్నది. మే నెల నుంచీ గత వారం వరకూ ఎలాంటి పురోగతి లేకపోవడంతో కేంద్ర రవాణా శాఖ కార్యదర్శి మరోసారి తెలంగాణ ప్రధాన కార్యదర్శికి లేఖ రాశారు. రాష్ట్రంలోని వాహనాల డాటాను 'వాహన్ పోర్టల్'కు తరలించే ప్రక్రియను వేగవంతం చేయడం ద్వారా రహదారి వినియోగదారులకు దేశవ్యాప్తంగా ఒకే విధమైన వెసులుబాటు కల్పించేందుకు తెలంగాణ నుంచి అధికారిక జోక్యం అవసరమని ఆ లేఖలో పేర్కొన్నారు. ఆ లేఖకు ప్రభుత్వం నుంచి స్పందన లేకపోవడంతో పథకం నుంచి రాష్ట్రాన్ని పక్కనపెట్టినట్టు తెలిసింది.

**వేధిస్తున్న సాంకేతిక సిబ్బంది కొరత**

ఉన్నతాధికారుల నిర్లక్ష్యానికి తోడు సాంకేతిక సిబ్బంది కొరత, వాహన రిజిస్ట్రేషన్ డాటా అసంపూర్తిగా ఉండటం, పాత రికార్డులు డిజిటలైజ్ కాకపోవడం తదితర సమస్యలతో రాష్ట్ర రవాణాశాఖ సతమతమవుతున్నది. తెలంగాణలోని వాణిజ్యేతర వాహనాల రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లు, వాహనదారుల డ్రైవింగ్ లైసెన్సులతోపాటు రిజిస్టర్లను జాతీయ రిజిస్టర్లయిన సారథి, వాహన్‌లో విలీనం చేయడం సాంతకేతిక అంశాలతో కూడుకున్న అంశం.

**వార్షిక టోల్‌పాస్ వల్ల ఉపయోగాలు**

రూ.3 వేలు చెల్లించి 'ఫాస్టాగ్' ఆధారిత యాన్యువల్ టోల్‌పాస్‌ను తీసుకుంటే రహదారులపై ఏడాదిలో 200 పర్యాయాలు టోల్‌ఫ్రీ క్రాసింగ్‌లను పొందవచ్చు. టోల్ ప్లాజాల వద్ద ఆటోమేటిక్ గుర్తింపు, త్వరిత క్లియరెన్స్‌కు ఈ పాస్ అనుమతిస్తుంది. దీంతో సమయం ఆదా అవుతుంది. దేశవ్యాప్తంగా నేషనల్ హైవేలు, ఎక్స్‌ప్రెస్‌వేలపై ఈ పాస్‌ను ఉపయోగించుకోవచ్చు. తరచూ ప్రయాణించే వారికి ఇది చాలా సౌకర్యవంతం. 'వాహన్' పోర్టల్ నుంచి రియల్‌టైమ్ ధ్రువీకరణ ద్వారా ఈ సీమ్ సమర, పారదర్శకమైనని కానున్నది.



# 'సృష్టి' ఫెర్టిలిటీ కేసులో కలకలం..

**తెలంగాణ బ్యూరో, (సిద్దిపేట పవర్) :**

వైద్య వర్గాల్లో 'సృష్టి' ఫెర్టిలిటీ కేసు మరోసారి తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ కేసులో పోలీసుల దర్యాప్తు వేగం పెంచింది. తాజాగా ఈ కేసులో విశాఖపట్నంలోని కింగ్ జార్జ్ హాస్పిటల్ (కేజీహెచ్)కు చెందిన ఇద్దరు వైద్యులను గోపాలపురం పోలీసులు అరెస్ట్ చేశారు. అరెస్ట్ అయిన వారిలో మత్తు వైద్య విభాగాధిపతి డాక్టర్ వాసుపల్లి రవి కుమార్, ప్రసూతి విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉషాదేవి ఉన్నారు. ఇక వాసుపల్లి రవి కుమార్ మాజీ ఎమ్మెల్యే తమ్ముడు కావడంతో ఈ కేసులో మరో రాజకీయ కోణాన్ని తీసుక రాబోతుంది.

ఇదివరకు ఇదే కేసులో అరెస్టయి, బెయిల్ పై విడుదలైన డాక్టర్ విద్యుల్లత కూడా కేజీహెచ్ పిల్లల విభాగంలో పనిచేశారు. ఈ వైద్యులు కేజీహెచ్‌లో విధులు నిర్వహిస్తూనే 'సృష్టి' ఫెర్టిలిటీ ఆసుపత్రిలో వైద్య సేవలు అందించేవారని ఆరోపణలు ఉన్నాయి. కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ వాణి ఈ అరెస్టులపై తనకు వివరాలు తెలియవని తెలిపారు. డాక్టర్ వాసుపల్లి రవి కుమార్ గత మూడు రోజులుగా సెలవులో ఉన్నట్లు సమాచారం.

ఇక మరో వైపు, ప్రధాన నిందితురాలు డాక్టర్ నమ్రతతో సంబంధాలు కలిగి ఉన్న ఇద్దరు వైద్యులు డాక్టర్ రమ్య, డాక్టర్ రవిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దీంతో ఇప్పటివరకు ఈ కేసులో అరెస్టైన వారి సంఖ్య 28కి చేరింది. దర్యాప్తులో బయటపడ్డ వివరాల ప్రకారం, సరోగసి పేరుతో డాక్టర్ నమ్రత ఇప్పటి వరకు సుమారు 50 మంది బాధితుల వద్ద నుంచి రూ.20 కోట్లకు పైగా వసూలు చేశారు. మరో కీలక నిందితురాలు సంతోషి ఏజెంట్ల ద్వారా 18 మంది శిశువులను సేకరించినట్లు తేలింది.

ముఖ్యంగా గిరిజన మహిళలను ప్రలోభపెట్టి వారి నుంచి శిశువులను రూ.5 లక్షలకు కొనుగోలు చేసి, తమ క్లయింట్లకు ఒక్కో శిశువును రూ.50 లక్షలకు విక్రయించినట్లు వెల్లడైంది. మొత్తం 80 మంది పిల్లలను అమ్మిన ఘటన వెలుగులోకి వచ్చింది. ఈ నేపథ్యంలో పోలీసులు డాక్టర్ నమ్రత బ్యాంక్ ఖాతాలను ఫ్రీజ్ చేశారు. తల్లులను గుర్తించి శిశువులను తిరిగి వారికి అప్పగించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు.




# లక్ష కోట్లలో 30% తినేసి.. హరీష్ రావు ప్రాజెక్టు దగ్గర పడుకున్నాడు

- కాళేశ్వరం అవినీతి.. లక్ష కోట్లు వేశారంటే 30 వేల కోట్లు కొట్టేశారా?
- కేసీఆర్ కూతురు ఢిల్లీ దుకాణం.. కుటుంబమే డాన్‌ల సంస్థగా మారిందన్న జగ్గారెడ్డి
- రేవంత్ బెడ్‌రూంలోకి పోలీసులు.. ఇది హద్దులు దాటి చేసిన దౌర్జన్యం : జగ్గారెడ్డి

**తెలంగాణ బ్యూరో, (సిద్దిపేట పవర్) :**

కాంగ్రెస్ సీనియర్ నేత జగ్గారెడ్డి మరోసారి బీఆర్ఎస్ (BRS) నాయకులపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ప్రాజెక్టుల లోపాలు, అవినీతి, లిక్కర్ దందాలు, భూ కబ్జాలు అంటూ మాజీ సీఎం కేసీఆర్ కుటుంబంపై నిప్పులు చెరిగారు. మీడియాతో మాట్లాడుతూ.. "కాళేశ్వరం ప్రాజెక్టు లక్ష కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించామని చెబుతారు. అందులో కనీసం 30 శాతం అంటే 30 వేల కోట్లు తినేశారు. హరీష్ రావు అందుకే ప్రాజెక్టు దగ్గరే పడుకున్నాడు. దమ్ముంటే ప్రభాకర్ రెడ్డి సమాధానం చెప్పాలి," అని జగ్గారెడ్డి అన్నారు. "మీరు దొంగలు.. మాపై నిందలు వేస్తారా? మీ పార్టీలా మేము ప్రైవేటు కంపెనీ అనుకున్నామా? ఔటర్ రింగ్ రోడ్ లీజుకు ఇచ్చి దాంట్లో డబ్బులు కొట్టారు. అప్పుల్లో కూడా కమిషన్లు వసూలు చేశారు. ఇలాంటి దందా ఎవడు చేయడు.. కానీ మీరు చేశారు," అంటూ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. "కేసీఆర్ కూతురు ఢిల్లీలో పెద్ద దుకాణం తెరిచింది. కేజ్రీవాల్ కథ ముగిసిపోయింది. కేసీఆర్ కుటుంబం మొత్తం డాన్‌ల కంపెనీ అయింది. మిగిలింది ఏమీ లేదు.. చెరువులు కూడా మింగేశారు," అని వ్యాఖ్యానించారు. "లిక్కర్ దందా పెద్దమ్మ గుడి కమాన్ నుంచి మాదాపూర్ దాకా రాత్రి రెండు గంటల వరకు సాగుతోంది. నేను పోలీసులను అడిగితే అది కేటీఆర్ బామ్మర్ది దందా అంటున్నారు. రోడ్డుకి లెఫ్ట్ కేటీఆర్ బావమరిది, రైట్ సంతోష్ సుట్టాలు.. ఇది ఏమి దందా? మొగోడివైతే స్పందించు ప్రభాకర్ రెడ్డి," అంటూ కౌంటర్ వేశారు. "రేవంత్ రెడ్డిని ఎంతగా వేధించారు. జగ్గారెడ్డి, రేవంత్ ఇద్దరమూ కేసీఆర్ కుట్రల బాధితులమే. రేవంత్ బెడ్‌రూం వరకు పోలీసులు చొరబడ్డారు. ఇది ఏ స్థాయి దౌర్జన్యం చెప్పండి. కానీ రేవంత్ మాత్రం మిమ్మల్ని కొడుతున్నాడా? తిడుతున్నాడా?" అంటూ ప్రశ్నించారు.

"బీజేపీ వాళ్ల మాటలు పట్టించుకోవద్దు. గాంధీ కుటుంబం మాత్రమే దేశ మత సామరస్యాన్ని కాపాడుతుంది. కరెన్సీ మీద గాంధీ బొమ్మ లేకుండా చేయాలి అనేది బీజేపీ లైన్. వాళ్లది బ్లాక్ మెయిల్ దందా," అంటూ కేంద్రంపై మండిపడ్డారు.

# కేసీఆర్ ఆఖరికి కూతురు, అల్లుడు ఫోన్లు కూడా ట్యాప్ చేయించారు

- ట్యాపింగ్ ద్వారా వేల కోట్లు దోచుకున్నారంటూ బండి సంజయ్ తీవ్ర ఆరోపణలు
- కేసీఆర్‌తో సీఎం రేవంత్ రెడ్డికి లోపాయికారీ ఒప్పందం ఉందని విమర్శ
- సిట్ విచారణపై అనుమానాలు, కేసును సీబీఐకి అప్పగించాలని డిమాండ్
- ఫోన్ ట్యాపింగ్ కేసులో సాక్షిగా వాంగ్మూలం నమోదు చేసిన బండి సంజయ్



**తెలంగాణ బ్యూరో, (సిద్దిపేట పవర్) :**

తెలంగాణ ఫోన్ ట్యాపింగ్ కేసులో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సంచలన ఆరోపణలు చేశారు. మాజీ ముఖ్యమంత్రి కే. చంద్రశేఖర్ రావు (కేసీఆర్) తన సొంత కూతురు కవిత, అల్లుడు అనిల్ కుమార్‌తో పాటు మేనల్లుడు, అప్పటి మంత్రి టీ. హరీశ్ రావు ఫోన్లను కూడా ట్యాప్ చేయించారని అన్నారు. శుక్రవారం నాడు ఈ కేసుకు సంబంధించి సిట్ ఎదుట సాక్షిగా హాజరైన ఆయన, విచారణ అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ పాలనలో మావోయిస్టుల పేరు చెప్పి రాజకీయ నాయకుల ఫోన్లను ట్యాప్ చేశారని బండి సంజయ్ ఆరోపించారు. కేవలం తన ఫోన్లే కాకుండా తన కుటుంబ సభ్యులు, పీఏ, చివరికి డ్రైవర్ ఫోన్లను కూడా ట్యాప్ చేశారని అన్నారు. బీఆర్ఎస్ మంత్రులు, ఎమ్మెల్యేలతో పాటు అప్పటి పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, న్యాయవాదులు, వ్యాపారవేత్తలు, ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్లు, సినీ నటుల ఫోన్లు కూడా ట్యాపింగ్ జాబితాలో ఉన్నాయని, ఆ జాబితా చూసి తాను ఆశ్చర్యపోయానని తెలిపారు. పేపర్ లీకేజీ కేసును విచారిస్తున్న హైకోర్టు న్యాయమూర్తి ఫోన్‌ను సైతం ట్యాప్ చేశారని ఆయన ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్ ద్వారా రాజకీయ నాయకులను బెదిరించి వందల కోట్లు స్వాధీనం చేసుకున్నారని బండి సంజయ్ ఆరోపించారు. అలా దొరికిన డబ్బును కేసీఆర్, కేటీఆర్, అప్పటి ఎస్ఐబీ చీఫ్ ప్రభాకర్ రావు, మరో పోలీసు అధికారి రాధాకిషన్ రావు పంచుకున్నారని అన్నారు. "రూ. 20 కోట్లు పట్టుకుంటే, రికార్డుల్లో కేవలం రూ. 2 కోట్లు మాత్రమే చూపించేవారు" అని ఆయన వివరించారు. లోక్‌సభ ఎన్నికల సమయంలో ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థి నుంచి రూ. 7 కోట్లు పట్టుకున్నారని, ఆ డబ్బు ఏమైందో ఇప్పటికీ తెలియదని అన్నారు. ఈ కేసు దర్యాప్తు విషయంలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై కూడా బండి సంజయ్ తీవ్ర విమర్శలు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, కేసీఆర్‌కు మధ్య రహస్య ఒప్పందం ఉందని, అందుకే ఆయనకు క్లీన్ చిట్ ఇచ్చారని ఆరోపించారు. వేల కోట్ల దోపిడీపై ఆధారాలున్నా ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడంలేదని ప్రశ్నించారు. సిట్‌కు ఈ కేసును దర్యాప్తు చేసే అధికారాలు లేవని, నిజాలు బయటకు రావాలంటే కేసును సీబీఐకి అప్పగించాలని డిమాండ్ చేశారు. ఈ కుంభకోణంపై విచారణ జరపాలని కోరుతూ ఈడీకి లేఖ రాయాలని ప్రభుత్వాన్ని కోరారు. కేసుకు సంబంధించిన కొన్ని ఆధారాలు, సమాచారాన్ని సీల్డ్ కవర్‌లో సిట్‌కు అందజేసినట్లు ఆయన తెలిపారు.



# డబుల్ బెడ్రూం ఇళ్ల పేరిట భారీ మోసం..

- డబుల్ బెడ్రూం ఆశ చూపి రూ.5 కోట్లు వసూలు చేసిన నాగరాజు
- నాగరాజు ఇంటి వద్ద ఆందోళనకు దిగిన బాధితులు
- పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితులు.. కేసు నమోదు

**తెలంగాణ బ్యూరో, (సిద్దిపేట పవర్) :**

సొంత ఇంటి కలలు కంటున్న అమాయక ప్రజలను మోసం చేసిన ఘటన మేడిపల్లిలో వెలుగులోకి వచ్చింది. డబుల్ బెడ్రూం ఇళ్లు ఇప్పిస్తానని ఆశ చూపుతూ ఒక వ్యక్తి సుమారు 100 మందికిపైగా వ్యక్తుల నుంచి రూ.5 కోట్లకు పైగా వసూలు చేశాడు. నాగరాజు అనే వ్యక్తి మూడు సంవత్సరాల కాలంగా ఈ మోసం చేస్తూ తప్పించుకుంటున్నట్లు బాధితులు తెలిపారు. నాగరాజు తనను ప్రభుత్వ డబుల్ బెడ్రూం స్కీంలో సంబంధాలు ఉన్న వ్యక్తిగా చెప్పుకుంటూ, ఒక్క ఇంటికో ఐదు లక్షల రూపాయలు అడిగి డబ్బులు వసూలు చేశాడు. కొంతమంది వద్ద మూడు సంవత్సరాల క్రితమే, మరికొందరిని రెండేళ్ల క్రితం, ఇంకొందరిని ఏడాది క్రితం ఇలా క్రమంగా డబ్బులు తీసుకున్నాడు.

నాగరాజు ఇంటి వద్దకు వెళ్లిన బాధితులు అక్కడ అతను లేకపోవడంతో తీవ్ర ఆవేదనకు గురయ్యారు. "రెక్కాడితే డొక్కాడిన బ్రతుకులు మావి. సొంత ఇంటికోసం ఎన్నో ఆశలతో డబ్బులు ఇచ్చాం. ఇప్పుడు మోసపోయాం" అని బాధితులు వాపోయారు. అమృత కాలనీలో ఉన్న నాగరాజు ఇంటి వద్ద ఆందోళన జరిగిన విషయం తెలుసుకున్న మేడిపల్లి పోలీసులు అక్కడకు చేరుకుని, ఫిర్యాదు చేసేందుకు పోలీస్ స్టేషన్‌కు రావాలని సూచించారు. బాధితులు ఆ వెంటనే మేడిపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# దుబ్బాక పోలీస్ స్టేషన్లో ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు...







**దుబ్బాక సిద్దిపేట పవర్ న్యూస్ ఆగస్టు 8 ప్రతినిధి**

అన్నా, చెల్లెళ్ల అనురాగానికి, అక్కా, తమ్ముళ్ల అనుబంధానికి ప్రతీక రక్షాబంధన్ (రాఖీ పౌర్ణమి) అని దుబ్బాక సీఐ పీ.శ్రీనివాస్ అన్నారు. శనివారం రాఖీ పౌర్ణమి పురస్కరించుకొని, దుబ్బాక పోలీస్ సర్కిల్ కార్యాలయం, దుబ్బాక పోలీస్ స్టేషన్లో శుక్రవారం మహిళా పోలీస్ సిబ్బంది ముందస్తు రక్షాబంధన్ వేడుకలను నిర్వహించారు ఈ సందర్భంగా మహిళా పోలీసులు సిఐ, ఎస్ఐ, ఇతర పోలీస్ సిబ్బంది చేతికి రాఖీలను కట్టి, వారికి మిఠాయిలు అందించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ రాఖీ పౌర్ణమి అనేది సోదర, సోదరీమణుల మధ్య బంధాన్ని మరింత బలోపేతం చేస్తుందన్నారు. రక్షాబంధన్ ను ప్రతి ఒక్కరూ కుటుంబ సభ్యులతో కలిసి ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ కే.కీర్తిరాజు, మాట్లాడుతూ ప్రయాణం చేసే అక్కా చెల్లె మహిళలు ప్రతి ఒక్కరు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం చేసి తమ అన్న తమ్ముళ్లకు బంధువులకు రాఖీ పౌర్ణమి పండగ ఘనంగా నిర్వహించుకుని సమయానికి తమగూటికి చక్కగా చేరుకోవాలని వారు కోరారు. ప్రయాణం చేసే సమయములో బస్సులో దొంగలు ఉంటారు కనుక తమ బంగారం నాణ్యాలను జాగ్రత్తగా చూసుకోవాలని వారు కోరారు.పలువురు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## సొంతింటి కలకు మొదటి అడుగు

- ఎమ్మెల్యే పల్లా కి ధన్యవాదాలు తెలిపిన కుటుంబ సభ్యులు

**చేర్యాల, ఆగస్టు 8 (సిద్దిపేట పవర్)**

జనగామ శాసనసభ్యులు డా.పల్లా రాజేశ్వర్ రెడ్డి సహకారంతో మంజూరైన ఇందిరమ్మ ఇండ్లుకి చేర్యాల పట్టణంలో నీ 3వార్డ్ లో భూమి పూజ చేయడం జరిగింది.

ఈ సందర్భంగా లబ్ధిదారులు భూమిగారి మమత ఇండ్లు మంజూరు చేసిన ఎమ్మెల్యే కి ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతున్నట్లు తెలియజేసారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో BRS పార్టీ జండా ఎగురవేయడమే తమ ఏకైక లక్ష్యమని వారు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ముస్తాల బాల నర్సయ్య, అంకుగారి శ్రీధర్ రెడ్డి, పూర్మ వెంకటరెడ్డి, శివగారి అంజయ్యz పచ్చిమదల సిద్ధి రాములు, మూడో వార్డు అధ్యక్షులు భూమిగారి రాజేందర్, భూమిగారి శ్రీరామ్, గుడ్డిపోషగల్ల శ్రీనివాస్, మల్లిగారి వినయ్, సంజీవులు బిక్షపతి, రవి, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు



## కుల అహంకారి గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తుంకుంటా నర్సారెడ్డి ని అరెస్ట్ చేయాలి

**దళిత మహిళాల డిమాండ్**

కాంగ్రెస్ పార్టీ యాస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు కొమ్ము విజయ్ కుమార్ సంఘటనలో నిందితుడు మాజీ ఏమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి ని ఎందుకు అరెస్ట్ చేస్తలేరు అని దళిత మహిళలు మండిపడ్డారు. కుల అహంకారం తో విర్రవీగుతున్న అతన్ని వెంటనే అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించాలని వారు డిమాండ్ చేశారు. కొండపాక మండల కేంద్రంలో విజయ్ కుమార్ కు మద్దతు గా ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ కు వినతి పత్రం సమర్పంచి మాట్లాడారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఇన్ని రోజులు కాంగ్రెస్ అంటే నే దళితుల పార్టీ అని అనుకున్నామని ఈ సంఘటన జరుగడం దురదృష్ట కరమని అన్నారు. వెంటనే కాంగ్రెస్ పార్టీ నుంచి నర్సారెడ్డి ని సస్పెండ్ చేసి తమ చిత్త శుద్ధిని నిరూపించుకోవాలని వారు హితవు పలికారు. లేని పక్షంలో భవిష్యత్తులో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని హెచ్చరించారు. నర్సారెడ్డి డౌన్ డౌన్, విజయ్ కుమార్ జిందాబాద్ అని ప్లేకార్డ్ లతో వారు ఊరేగింపు చేశారు. ఈ కార్యక్రమంలో లచ్చవ్వ అంజలి నాగవ్వ, లక్ష్మి, గంగవ్వ, యాదవ్వ మహిళలు తదితరులు పాల్గొన్నారు.




## కనిపెంచితే చివరికి చావే దిక్కా...!

- పేరేంట్స్ ఆశలను అడియాసాలు చేసిన కూతురు
- కూతురు చేసిన పనికి బాధతో తండ్రి బలవన్మరణం
- రాంగోపాల్ పేట లో విషాద ఘటన

**సికింద్రాబాద్, ఆగస్ట్ 08 ( సిద్దిపేట పవర్) :**

ఒక్కగానొక్క కూతురును అల్లారు ముద్దుగా పెంచితే, తల్లిదండ్రుల ఆశలను అడియాసాలు చేస్తూ వేరే వ్యక్తితో వెళ్ళిపోయిన కూతురు చేసిన నిర్వాకానికి తీవ్ర మనస్థాపంతో ఓ తండ్రి బలయ్యాడు. రాంగోపాల్ పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఈ ఘటనకు సంబందించిన వివరాలను పోలీసులు వెల్లడించారు. వెంగళ రావునగర్ కు చెందిన జంగిటి రామస్వామి (50) ఆటో నడుపుతూ కుటుంబపోషణ చేస్తున్నాడు. భార్య లక్ష్మి సికింద్రాబాద్ బుద్ధభవన్ లోని జీహెచ్ఎమ్సీ కార్యాలయంలో స్వీపర్ గా పనిచేస్తోంది. గత నెల 30 తారీఖున కూతురు ఇంట్లోనుంచి ఎటో వెళ్ళిపోయింది. తెలిసిన అన్ని చోట్ల వెతికినప్పటికీ ఆచూకీ దొరక్కపోవడంతో తండ్రి రామస్వామి రాంగోపాల్పేట పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు. మిస్సింగ్ కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ చేపట్టారు. అయితే సదరు యువతి ఓ పెండ్లైన యువకుడితో వెళ్ళిపోయినట్లు పోలీసుల విచారణలో తేలింది. దాంతో తల్లిదండ్రులు తీవ్ర ఆవేదనకు గురయ్యారు. ఓ వైపు కంటికి రెప్పలా పెంచిన కూతురు తమను విడిచివెళ్ళి పోయిందనే బాధ మరో వైపు చుట్టుపక్కల వాళ్ళు కూతురు గురించి పలు రకాలుగా సూటిపోటి మాటలు మాట్లాడుతుండటంతో రామస్వామి తీవ్ర మనస్థాపానికి గురయ్యాడు. బుధవారం రాత్రి ఇంట్లో అంతా కలసి భోజనం చేసి గదిలోకి వెళ్ళి నిద్రపోయారు. తెల్లవారి భర్తను నిద్రలేపేందుకు భార్య లక్ష్మీ వెళ్ళి చూడగా, అతడు ఫ్యాన్ కు ఉరివేసుకొని వేలాడుతూ విగతజీవిగా కనిపించాడు. భార్య ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.స్థానికంగా సంచలనం రేపిన ఈ ఘటన పలువురిని కంటతడి పెట్టించింది. కూతురు చేసిన పనికి తండ్రి ప్రాణం పోయిందని బాధను వ్యక్తం చేశారు.

## మాజీ ఎమ్మెల్యే తుంకుంటా నర్సారెడ్డి సహకారంతో రూ.5 లక్షల యల్ ఓ సి అందజేత

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం :**

గజ్వేల్ పట్టణానికి చెందిన లగిషెట్టి దుర్గయ్య కుమారుడు కార్తీక్ కుమార్ నిమ్స్ హాస్పిటల్ లో గుండె వ్యాధి గురించి సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు తుంకుంటా నర్సారెడ్డి సహకారంతో ఐదు లక్షల రూపాయల ఎన్ఓసిని బాధితునికి ఇప్పించడం జరిగిందని గజ్వేల్ ఏఎంసీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేద బడుగు బలహీన వర్గాలకు అండగా ఉంటుందని తెలిపారు. వీరితో పాటుగా కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.





## దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి తక్షణమే దళిత మంత్రులకు క్షమాపణ చెప్పాలి

**దుబ్బాక సిద్దిపేట పవర్ న్యూస్ ఆగస్టు 8 ప్రతినిధి**

దళిత మంత్రులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పై కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.

దుబ్బాకలో CSR క్యాంపు కార్యాలయం లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఓట్లకు డబ్బులు పంచి గెలిచి, అహంకారంతో కొత్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడడం సిగ్గుచేటన్నారు. 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న కొత్త ప్రభాకర్ రెడ్డి దుబ్బాక నియోజకవర్గానికి చేసింది ఏమీ లేదని, కేవలం సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు తొత్తుగా వ్యవహరించడం జరిగిందన్నారు. డబ్బుందనే అహంకారంతో కలెక్టర్లపై, దళిత మంత్రులపై ఇష్టనుసారంగా మతిభ్రమించినట్లు కొత్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడితే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. సత్యం రామలింగరాజు, కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి సొమ్మును కూడబెట్టుకున్న ప్రభాకర్ రెడ్డి నేడు విమర్శలు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే, మంత్రులపై మరోసారి విమర్శలు చేస్తే కొత్త ప్రభాకర్ రెడ్డి ఎక్కడ తిరిగిన అడ్డుకొని బుద్ధి చెప్తామన్నారు. రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్న రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డితో కలిసి అధికారులపై జూలం ప్రదర్శించడం సరైంది కాదన్నారు. పదవికి వన్నె తెచ్చే విధంగా బక్కి వెంకటయ్య నడుచుకోవాలని చెరుకు శ్రీనివాస్ రెడ్డి సూచించారు.

ఈకార్యక్రమంలో దుబ్బాక కాంగ్రెస్ పార్టీ నాయకులు పాతూరు వెంకటస్వామి గౌడ్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...




## నిరుపేదలకు వరం సీఎం సహాయనిధి

**దుబ్బాక సిద్దిపేట పవర్ ఆగస్టు 8 ప్రతినిధి**

దుబ్బాక, అక్బర్ పేట భూంపల్లి, మిరుదొడ్డి మండలాలకు సంబంధించిన లబ్ధిదారులకు దుబ్బాక CSR క్యాంపు కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి. అర్హులైన 41 మంది లబ్ధిదారులకు రూ. 12.లక్షల 55 వేల 500 రూపాయల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు.

ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న కుటుంబాలను ఆదుకునేందుకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతగానో ఉపయోగపడుతోందని శ్రీనివాస్ రెడ్డి ఈ సందర్భంగా తెలిపారు. ప్రభుత్వ సహాయ పథకాలు ప్రతి ఒక్కరికి అందేలా పని చేస్తున్నామని ఆయన వెల్లడించారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన కత్తి కార్తీక గౌడ్

**దుబ్బాక సిద్దిపేట పవర్ న్యూస్ ఆగస్టు 8 ప్రతినిధి**

అక్బర్పేట్ భూంపల్లి మండలం మోతే గ్రామానికి చెందిన ఇరుకుల రాజిరెడ్డి రామ ల కుమార్తె నవీన మరియు దేవి రెడ్డి ల వివాహ మహోత్సవం సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తిక గౌడ్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

ఈ వేడుకలో సీనియర్ నాయకులు కొత్త దేవి రెడ్డి, యాదవ్ రెడ్డి, రఘుపతి రెడ్డి, నరేంద్ర రెడ్డి, ఖాజీపూర్ తిరుపతి రెడ్డి, శరవణ రెడ్డి, నరేష్ రెడ్డి, మహేందర్ గౌడ్, పరశురామ్, కామోజీ అనురాధ తదితరులు పాల్గొన్నారు.

## వీరన్నపేట లో వరలక్ష్మి వ్రతం

**చేర్యాల, ఆగస్టు 8 (సిద్దిపేట పవర్)**

చేర్యాల మండలంలోని, వీరన్నపేట గ్రామంలో అంగన్వాడీ 2 వ కేంద్రంలో పిల్లల తల్లులతో కలిసి అంగన్వాడీ టీచర్ అరుణ వరలక్ష్మీ వ్రతాన్ని నిర్వహించారు..ఈ సందర్భంగా అరుణ మాట్లాడుతూ ముత్తైదువుల అందరికీ ప్రీతి పాత్రమైన వరలక్ష్మీ వ్రతాన్ని మా అంగన్వాడీ కేంద్రం లో జరపడం ఆనందంగా ఉంది అని, ఆ అమ్మ వారి కరుణా కటాక్షాలు అందరిపై ఉండాలి అని పూజించడం జరిగింది అని తెలిపారు..కార్యక్రమంలో ANM గీతా, ఆశా లు రజిత భాగ్య మరియు మానస, కళ్యాణి, నాగరాణి, రేణుక, స్వప్న, అనూష, రాధిక తో పాటు రాఖీ పండుగ ఘనంగా నిర్వహించడం జరిగింది



## పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**సికింద్రాబాద్, ఆగస్ట్ 08 ( సిద్దిపేట పవర్) :**

కంటోన్మెంట్ నియోజకవర్గంలో 62 మంది లబ్ధిదారులకు మంజూరు అయిన కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే శ్రీగణేష్ శుక్రవారం పికెట్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అధికారులతో కలిసి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని, పేద కుటుంబాలు ఆడపిల్లల పెళ్లిళ్లు చేసి అప్పుల పాలు కావద్దు అనే ఉద్దేశంతో ప్రభుత్వం కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకం ద్వారా రూ.1,16,000 లను అందిస్తుందని, 62 కుటుంబాలకు చెక్కుల పంపిణీ చేయడం ఆనందంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని అధికారులతో నిరంతరం పర్యవేక్షించి చెక్కుల పంపిణీ ఆలస్యం కాకుండా చూస్తున్నారని, అధికారులు కూడా నిబద్ధతతో పనిచేస్తున్నారని తెలిపారు.



## కంటోన్మెంట్ బోర్డు సీఈఓ తో ఎమ్మెల్యే భేటీ

**సికింద్రాబాద్, ఆగస్ట్ 08 ( సిద్దిపేట పవర్) :**

కంటోన్మెంట్ నియోజకవర్గంలో పేద ప్రజల వైద్య అవసరాల కోసం నూతనంగా నాలుగు యూపీహెచ్సీ ( అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్స్) లు మంజూరు అయ్యాయి. ఈ నేపద్యంలో కొత్త యూపీహెచ్సీలతో పాటు అంగన్ వాడీ సెంటర్ లను ఏర్పాటు చేయవలసిన ప్రాంతాల గురించి శుక్రవారం కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేశ్ కంటోన్మెట్ బోర్డు సీఈవో మధుకర్ నాయక్ తో కలిసి చర్చించారు. అలాగే కంటోన్మెంట్ బోర్డు పరిధిలో నెలకొన్న పలు సమస్యలపై కంటోన్మెంట్ సీఈవో తో ఎమ్మెల్యే మాట్లాడారు.





# శ్రీమాణిక్యాలమ్మ వారి గాజుల అలంకారణలో ఉజ్జయిని అమ్మవారు

**సికింద్రాబాద్, ఆగస్ట్ 08 ( సిద్దిపేట పవర్) :**



శ్రావణమాసం మూడవ శుక్రవారం సందర్భంగా సికింద్రాబాద్‌లోని శ్రీ ఉజ్జయిని మహాకాళి ఆలయంలోని అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. ఈ సందర్భంగా మహాకాళి అమ్మవారు మాణిక్యాలమ్మ వారిగాజుల అలంకారణలో భక్తులకు దర్శనమిచ్చారు. వందలాదిమంది మహిళలు ఆలయాన్ని సందర్శించి అమ్మవారిని దర్శించుకున్నారు. అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. ఇళ్లలో వండిన సాకలను తీసుకొచ్చి అమ్మవారికి భక్తి ప్రవత్తులతో సమర్పించారు.ఆలయం లోపల గాజుల తోరణాలతో ఆకర్షణీయంగా అలంకరించారు.

# దళితుల పై పోలీసుల దాడి పై సమగ్ర దర్యాప్తు చేయాలి

**దుబ్బాక సిద్దిపేట పవర్ న్యూస్ ఆగస్టు 8 ప్రతినిధి**



రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అదేశం

చేగుంట మండలం బోనాల కొండాపూర్ దళితుల పై పోలీసుల చెసిన దాడి పై సమగ్ర దర్యాప్తు జరపాలని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ఆదేశించారు. మెదక్ జిల్లా చేగుంట మండలం బోనాల కొండాపూర్ దళితుల పై బైంసా, చేగుంట పోలీసులు చెసిన దాడి పై శుక్రవారంనాడు రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య విచారణ జరిపారు. ఈసందర్భంగా పోలీసుల దాడి పై బాధితులు చంద్రం, రత్న ,సంజీవ్,గ్రామస్తులు వివరించారు. మఫ్టిలో వచ్చిన పోలీసులు మా కుమారుడు సురేష్ ను పెట్రోల్ తీసుకురమ్మని పొన్ చెయించి పిలిపించుకొని చిత్రహింసలకు కు గురి చేసిన వారిని పట్టుకొనికి ప్రయత్నించగా ఇద్దరు పారిపోయి ఒకరు దొరికితే పోలీసులు అని చెప్పగానె గ్రామ పెద్దలకు అప్పజెప్పగా చేగుంట పోలీసులకు సమాచారం ఇవ్వగా ఎస్.ఐ .చైతన్య రెడ్డి ఎలాంటి విచారణ చేయకుండా నే లాఠి చార్జి చేశారని ,బూతులు తిట్టారని,బాధితులు కన్నిటి పర్యంతమయ్యారు.మహిళ పోలీసులు లేకుండా నే తనను అరెస్టు చెసి తల వెంట్రుకలు పట్టి లాగరని బాధితురాలు రత్న వివరించారు. స్టేషను లో కులం పేరుతో దూషించి అత్యాచారం చెయిస్తాని ఎస్.ఐ బెదిరింపులకు పాల్పడ్డారని తెలిపారు. దళితులంటె పోలీసులు ఎమైన చేయచ్చు నా అని బాధితుడు చంద్రం ప్రశ్నించారు. మఫ్టిలో వచ్చి బైంసా పోలీసుల పై దొంగలాగా దళితయువకుడి పై దాడి చేశారని డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ వివరించారు. చేగుంట ఎస్.ఐ దళిత వాడ పై పడి దౌర్జన్యానికి పాల్పడ్డారని చర్యలు తీసుకొవాలని కమిషన్ చైర్మన్ కు వివరించారు. తుప్రాన్ డిఎస్‌పి నరేందర్ గౌడ్ మాట్లాడుతూ తమకు సమాచారం లేకుండా బైంసా ఐడి పార్టి పోలీసులు బి.కొండాపూర్ కు మైనర్ బాలిక కిడ్నాప్ కేసులో నిందితుల కొదం వచ్చారని ఈ సందర్భంగా జరిగిన పరస్పర దాడి పై విచారణ వ్యక్తం చేస్తున్నట్లు ప్రకటించారు. పోలీసుల పై దాడి చేయడం వారికి గాయాలు కావడంతోనె వివాదం జరిగినదని పోలీసులకు కొన్ని అధికారాలు వున్నాయని చెప్పగా డిబిఎఫ్ నేత శంకర్ చట్ట ప్రకారం పోలీసులకు కొట్టె అధికారం లేదని ఒక వైపు ఫ్రెండ్లి పోలీసులమని చెప్పుకుంటా దళితుల పై దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండించారు.బాధితుల పై బనాయించిన అక్రమ కేసులను ఎత్తివేయాలని ,పోలీసుల వెధింపుల కు మైసయ్య మరణించినందున పోలీసుల పై హత్య నేరంతో పాటు,ఎస్సీ,ఎస్టి అత్యాచారాల నిరోధక చట్టం కింద కేసులు నమోదు చెయాలని చైర్మన్ కు విన్నవించారు.అందరి వాదనలు ఒపిక గా విన్న రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ బైంసా పోలీసుల తప్పిదం ,చేగుంట పోలీసుల అతి ఉత్సాహం వల్ల నే దళితుల పై దాడి జరిగినదని ఈ సంఘటన పై సమగ్ర దర్యాప్తు జరపాలని పోలీసులను అదేశించారు. దాడి బాధకరమని విచారం వ్యక్తం చేశారు.జిల్లా ఎస్.పి,కలెక్టర్ లతో చర్చించి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. బాధిత కుటుంబాన్ని అదుకొవాలని తుప్రాన్ ఆర్డిఓ జయచంద్రారెడ్డి,చేగుంట తహసీల్దారు శ్రీ కాంత్ లను ఆదేశించారు. ఈ కార్యక్రమం లో రామయం పేట సి.ఐ,వెంకట రాజం,దళిత సంఘాల నాయకులు దుబాషి సంజీవ్,సామల అశోక్, కొండి స్వామి,బ్యాగరి వేణు,బండారు రాజు ,పుట్ట రాజు, గ్రామ నాయకులు రాజిరెడ్డి,శ్రీ నివాస్ తదితరులు పాల్గొన్నారు.



# అమెరికా సామ్రాజ్యవాద విధానాలతో ప్రపంచ దేశాలకు ప్రమాదం

**క్యూబాకు సంఘీభావ నిధి అందజేస్తున్న రాణే పరిశ్రమ యూనియన్ నాయకత్వం**

**సిద్దిపేట పవర్ గజ్వెల్ నియోజకవర్గం :**

అమెరికా సామ్రాజ్యవాద విధానాలతో ప్రపంచ దేశాలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని సిఐటియు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య అన్నారు. సిఐటియు సిద్దిపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో క్యూబాకు సంఘీభావ నిధి కార్మికుల నుండి విరాళాల సేకరించడం జరిగింది . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమెరికాకు దగ్గరలో ఉన్న క్యూబా దేశమును ఆర్థికంగా, వాణిజ్య పరంగా ఇబ్బందులకు గురి చేస్తూ తీవ్రమైన నిర్బంధన్ని ప్రయోగిస్తుందని అన్నారు. సోషలిస్ట్ దేశమైన క్యూబా విద్యాపరంగా వైద్య పరంగా ప్రపంచంలో ముందుందని కరోనా సమయంలో 120 పైగా దేశాలకు తమ దేశానికి చెందిన డాక్టర్లను, నర్సులను, కరోనా మందులను పంపించి ఉచితంగా ప్రపంచానికి సేవ చేసిందని అన్నారు. గత అనేక సంవత్సరాలుగా అమెరికా తన ఆంక్షలు విధిస్తూ క్యూబాకు ప్రపంచం నుంచి వచ్చిన సరుకులను నిలిపివేసిందని అక్కడి ప్రజలను ఆకలితో ఇబ్బంది పడే విధంగా, క్యూబా ప్రజలను మానసికంగా వేధింపులకు గురిచేస్తుందని అన్నారు. భారత్ పై సుమారు 50% పన్నులు విధిస్తూ భారత ప్రజలపై భారం మోపడంతో పాటు, ఈ దేశ పారిశ్రామిక రంగాన్ని కుదేలు చేసే విధంగా కుట్ర చేస్తుందని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా యుద్ధాలు ప్రోత్సహిస్తూ తన వ్యాపారాన్ని కొనసాగిస్తుందని అన్నారు. ప్రపంచంలో నాతో కూటమి ద్వారా తన ఆధిపత్యాన్ని చెలాయిస్తూ వెనుకబడ్డ దేశాలను చిన్న దేశాలను తన గుప్పిట్లో ఉంచుకుంటుందని ఆ దేశాలలోని సంపద చమురును తీసుకెళుతుందని విమర్శించారు.ఈ కార్యక్రమం లో యూనియన్ ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్, ఉప ప్రధాన కార్యదర్శి బండ్ల స్వామి, బిక్షపతి చంద్రశేఖర్ రెడ్డి వెంకట్రావు సాజిద్ ఏ శ్రీనివాస్ రాజగోపాల్ స్వామి తదితరులు పాల్గొన్నారు.



# నాంచార్ పల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయం వద్ద ఘనంగా కుంకుమార్చన పూజలు

సిద్దిపేట అర్బన్ మండలం నాంచారుపల్లి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవాలయం లో ఆలయ ప్రధాన పూజారి బోనాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో వరలక్ష్మి వ్రతమహోత్సవం శుక్రవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. స్వయంభు లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం వద్ద తెల్లవారుజాము నుంచే అధిక సంఖ్యలో మహిళలు, భక్తులు పాల్గొని పూజలు, కుంకుమార్చన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన పూజారి బోనాల శ్రీనివాస్ మాట్లాడుతూ.. వరలక్ష్మి మహోత్సవం సందర్భంగా ఆలయం వద్ద పెద్ద ఎత్తున మహిళలు కుంకుమార్చన నిర్వహించినట్లు తెలిపారు. భక్తులు తమ మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం స్వామివారి పల్లకి సేవ నిర్వహించినట్లు తెలిపారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో వంగ లావణ్య రాజశేఖర్ రెడ్డి, పెద్ద ఎత్తున భక్తులు, మహిళలు పాల్గొన్నారు.




## రక్షాబంధన్ రాఖీపౌర్ణమి

# ఆత్మీయతా రక్షణకవచం


**సుప్రసిద్ధ చిత్రకారులు రుస్తుం**

రాఖీ పౌర్ణమి పండుగను పురస్కరించుకుని శుక్రవారం రుస్తుం ఆర్ట్ గ్యాలరీలో "రాఖీ రక్షణ కవచం" రాఖీపున్నమి చిత్రాన్ని అంతర్జాతీయ చిత్రకారులు రుస్తుం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. రాఖీపౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేస్తూ, రాఖీ పౌర్ణమి అక్కాచెల్లి అన్నాతమ్ముళ్ల ఆత్మీయ బంధానికి రక్షణ కవచం రక్షాబంధన్ అని తరతరాలుగా భారతదేశ సంస్కృతులు ఉమ్మడి కుటుంబాల ఆత్మీయత అనుబంధాలు ప్రేమానురాగాలు వాచ్చల్యానికి ఎల్లవేళలా విడిపోని బంధమై కళాత్మక జీవన సౌందర్యాన్ని బలోపేతం చేస్తూ పరిమళిస్తుంటాయన్నారు. ప్రపంచ దేశాలకు అంతుపట్టని భారతజాతి సంస్కృతి సంప్రదాయం ఆచార వ్యవహారాలు ఉమ్మడి కుటుంభం భిన్నత్వంలో ఏకత్వం ఐక్యత వారిని మంత్ర ముగ్ధులను చేస్తున్నవని, మన సంస్కృతిని ఎల్లవేళలా కాపాడుకుంటూ రాఖీ పౌర్ణమి అందరి జీవితాల్లో సుఖసంతోషాలు శాంతిసౌభాగ్యాలు ఐకమత్యం, పెంపొందించాలని మానవతా చిత్రకారులు రుస్తుం ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఎ ఎఫ్ అధ్యక్షురాలు జులేఖరుస్తుం, రహీమ్, సాధిక్, నైరూప్య చిత్రకారుడు నహీంరుస్తుం, నేచర్ ఆర్టిస్ట్, అసిస్టెంట్ ప్రొఫెసర్ రుబినారుస్తుం తదితరులు పాల్గొన్నారు.









# మృతురాలు కుటుంబానికి రూ. 5,000/ ఆర్థిక సహాయం అందజేత

- **జిల్లా కాంగ్రెస్ విభాగం నాయకులు కాంగ్రెస్ నేత చిలుకూరి మహేందర్ రెడ్డి**

**సిద్దిపేట పవర్ గజ్వెల్ నియోజకవర్గం :**



జగదేవపూర్ మండల పరిధిలోని దౌలాపూర్ గ్రామానికి చెందిన కొలిప్యాక చిన్న యాదమ్మ అనారోగ్యం తో మృతి చెందారు. విషయం తెలుసుకున్న జిల్లా కాంగ్రెస్ విభాగం నాయకులు కాంగ్రెస్ నేత చిలుకూరి మహేందర్ రెడ్డి మృతి రాలు కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి మనో ధైర్యంతో ఉండాలని తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గ్రామంలో ప్రతి నిరుపేద కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. విరితోపాటుగా ఇటిక్యాల సుధాకర్ రెడ్డి కుకునూరి కృష్ణ హనుమండ్ల మనోహర్ ముక్కెర ఇస్తరి కేశపురం పెద్దులు ఆకారం శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# సమాజ సేవకులు ఈ అన్నదమ్ములు

**చేర్యాల, ఆగస్టు 8 (సిద్దిపేట పవర్)**

చేర్యాల పట్టణానికి చెందిన రామ్ లక్ష్మణ్ అనే అన్నదమ్ములు, చేర్యాల ప్రాంతంలో ఏ కుటుంబం అయినా ఆపదలో ఉంది అని తెలిస్తే వారు ముందుండి ఆ కుటుంబానికి ఆర్థిక సాయం అందించడం జరుగుతుంది..ఇప్పటి వరకు ఆ అన్నదమ్ములు ఒక 50 కుటుంబాల వరకు ఆర్థిక సాయం అందించారు..అలాగే కొన్ని ప్రభుత్వ పాఠశాలలో ఫిల్టర్ వాటర్ ప్లాంట్ లను, పాఠశాల అవసరాలను కూడా తీర్చారు. అదే విధంగా వీరు గర్భిణీ స్త్రీలకు అత్యవసర సమయాల్లో రక్త దానం కూడా చేశారు, చేస్తున్నారు..శుక్రవారం రోజున వారి జన్మదినం సందర్భంగా చేర్యాల ప్రాంత యువకులు వారికి శుభాకాంక్షలు తెలిపారు..ఈ సందర్భంగా రామ్ లక్ష్మణ్ మాట్లాడుతూ మేము చేస్తున్న ఈ సేవ మాది మాత్రమే కాదు మా వెనుక ఉన్న మా సభ్యులది, అలాగే మేము పెట్టిన ప్రతీ సందేశానికి ఆర్థిక సాయం చేస్తున్న దాతలది అని కూడా తెలిపారు..వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతీ ఒక్కరికీ రామ్ లక్ష్మణ్ లు ధన్యవాదాలు తెలిపారు..



# తనకు రాజకీయ ఓనమాలు నేర్పించింది దళితులు

- **సన్న బియ్యం పంపిణీలో భాగంగా దళిత కుటుంబ సభ్యులతో కలిసి సహపంక్తి భోజనం**
- **దళిత కుటుంబాల ఆర్థిక అభివృద్ధికి ప్రాధాన్యత**
- **కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు కష్టపడే ప్రతి కార్యకర్తకు అండగా ఉంటా**
- **డీసీసీ అధ్యక్షుడు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి**

**సిద్దిపేట పవర్ గజ్వెల్ నియోజకవర్గం :**



తనకు రాజకీయ ఓనమాలు నేర్పించింది దళితులే కాగా, పార్టీ పరిష్టతకు కష్టపడే ప్రతి కార్యకర్తకు అండగా ఉంటూ వారంలో ఒకరోజు దళిత కార్యకర్త కుటుంబ సభ్యులతో సహపంక్తి భోజనం చేయనున్నట్లు డిసిసి అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ దళిత నేత శివులు గృహంలో ఆయన కుటుంబ సభ్యులతో కలిసి అల్పాహారం చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. తనను దళిత వ్యతిరేకిగా కొందరు పనిగట్టుకుని ప్రచారం చేయడం దురదృష్టకరమని, అయితే తన రాజకీయ జీవితం వర్గల్ దళితవాడల్లో ప్రారంభమైనట్లు గుర్తు చేశారు. తనకు వారు రాజకీయ ఓనమాలు నేర్పించి కడుపులో పెట్టుకొని కాపాడుకున్నట్లు స్పష్టం చేశారు. వర్గల్ సర్పంచ్ గా తన రాజకీయ జీవితం ప్రారంభం కాగా, చిన్నతనం నుండి దళితులు అయ్యగళ్ళ శంబయ్య, అయ్యగళ్ళ నర్సయ్య, అయ్యగళ్ళ రాజమల్లయ్య, కిష్టనోల్ల వెంకయ్య, కిష్టానోళ్ల సాయిలు, భాగనోళ్ళ ముత్తయ్య, భాగనోళ్ళ నర్సయ్య తదితర 40 కుటుంబాలు తనను వెన్నంటి ఉంటూ కంటికి రెప్పలా కాపాడుకున్నట్లు చెప్పారు. తన విద్యాభ్యాసం హైదరాబాదులో జరగగా, సెలవు రోజుల్లో గ్రామానికి వచ్చిన తనను దళిత కుటుంబాలే సర్పంచిగా నిలిపి గెలిపించినట్లు చెప్పారు. అనంతరం ఎంపీపీగా ప్యాక్స్ చైర్మన్గా డిసిసిబి అధ్యక్షులుగా ఎమ్మెల్యేగా గెలుపొందడంలో దళితుల కృషి ఎంతో ఉన్నట్లు చెప్పారు. భూస్వామి కుటుంబం నుండి వచ్చిన తనకు ఆ లక్షణాలు ఎప్పుడూ లేవని పేర్కొంటూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సన్న బియ్యం పంపిణీలో భాగంగా దళితుల ఇళ్లలో సహపంక్తి భోజనాలు చేసినట్లు స్పష్టం చేశారు. రాజకీయ ఎదుగుదలతో విమర్శలు సహజమని, అయితే అందులో ఎంతో కొంత నిజం ఉండాలని అన్నారు. రాజకీయాల్లో ఆటు పోట్లు, కష్ట సుఖాలు సహజమని, అయితే తనపై వచ్చిన అపవాదు తొలగించుకోవడం తన బాధ్యతంటూ వివరించారు. ఆయన వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఆంక్ష రెడ్డి, ఎఎంసి వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, మాజీ ఎంపీపీ మోహన్, పట్టణ అధ్యక్షులు మొనగారి రాజు, నక్క రాములు, ఎఎంసి డైరెక్టర్ యాదగిరి, సుఖేందర్ రెడ్డి, కుంట్లా లక్ష్మరెడ్డి, డప్పు గణేష్, దయాల యాదగిరి, కర్ణకార్ రెడ్డి, నరసాగౌడ్, కొడకండ్ల నర్సింలు, పేర్క నాగరాజు, నక్క రేగొండ, అజ్గర్, గుంటుకు శ్రీను, కొండల్ రెడ్డి, ఉడెం శ్రీను, గాడిపల్లి శ్రీను, సూకం సురేష్, అరుణ్ తదితరుల పాల్గొన్నారు.